# క్రీడలకు ఏఎన్‌యు పుట్టినిల్లు

**- రిజిస్ట్రార్ బండి కరుణ- ఏఎన్‌యులో ప్రారంభమైన అంతర జిల్లాల అథ్లెటిక్స్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అగస్టు26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్రీడల నిర్వహణకు ఏఎన్‌యు వేదికగా నిలుస్తుందని ఏఎన్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ బండి కరుణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల జూనియర్ అథ్లెటిక్ మీట్-2022 శుక్రవారం లాంచనంగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డి.నాగేశ్వరరావు అధ్యక్షత



పరుగు పోటీలో పాల్గొన్న అథ్లెట్స్

వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న రిజిస్ట్రార్ కరుణ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలోనూ నిర్వహణలోనూ యూనివర్సిటీ ముందుంటుందన్నారు. అథ్లెటిక్ మీట్ నిర్వాహక కార్యదర్శి హైమ మాట్లాడుతూ 26,27,28 తేదీలలో జరిగే ఈక్రీడలలో అథ్లెటిక్స్ లోనే వ్యక్తిగత ప్రతిభ ప్రదర్శన ఉంటుందన్నారు. క్రీడల నిర్వహణకు అవకాశం ఇచ్చిన యూనివర్సిటీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలలో 14,16,18,20 సంవత్సరాల లోపు బాలబాలికలు జట్లుతమ ప్రతిభను నిరూపించుకుంటారన్నారు. వచ్చే నెలలో జరిగే అంతర రాష్ట్ర దక్షిణ మండల స్థాయి చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య డైరెక్టర్ డాక్టర్ పి.జాన్సన్, ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, టెక్నికల్ కమిటీ చైర్మన్ వై.ఎం భాషా, ఛీఫ్ కోచ్ కె.వంశీధర్, శిక్షకులు కృష్ణమోహన్, ప్రసాద్‌రెడ్డి, ఫెడరేషన్ జాయింట్ సెక్రటరి ఏ.వి.రాఘవేంద్రరావు,, యోగా కోర్సు కోఆర్డినేటర్ డి.సూర్యనారాయణ, బి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా జూనియర్ ప్రపంచ క్రీడల పోటీలలో రెండుసార్లు పాల్గొన్న కృష్ణాజిల్లా క్రీడాకారిణి రజిత క్రీడాకారుల తరుపున ప్రమాణం చేశారు.

# సేవా మూర్తి మధర్ థెరిస్సాకు ఏఎన్‌యు నివాళి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అగస్టు26, ప్రభాతవార్త:** ప్రపంచ సేవా మూర్తిగా అందరి మన్ననలు పొందిన మధర్ థెరిస్సాకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నివాళి అర్పించింది. శుక్రవారం మధర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకుని వీసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీసి మధర్ థెరిస్సా సేవలను గుర్తుచేశారు. ప్రతీ ఒక్కరికి మంచి చేయాలని, సేవ



మధర్ థెరిస్సాకు నివాళి అర్పిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్, అధికారులు

ద్వారా మానవత్వాన్ని చాటుకోవాలని ప్రత్యక్షంగా చేసి చూపించారని ఆమెను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ డాక్టర్ బి.కరుణ, ఓఎస్‌డి డాక్టర్ సునీత, ప్రిన్సిపాల్స్ శ్రీనివాసరెడ్డి, సిద్దయ్య, సిడిసి డీన్ మధుబాబు, పాలకమండలి సభ్యులు సరస్వతీ రాజుల అయ్యర్, కోఆర్డినేటర్‌లు ఉదయకుమార్, సోమశేఖర్, నాగకిషోర్, ఇంజనీర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# మధర్ థెరిస్సా జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

**గుంటూరు అర్బన్, ఆగష్టు 26, ప్రభాతవార్త :** శాంతి,ప్రేమ,సేవాభావాలతో సమాజంలో నిరాదరణకు గురైన వారిని అక్కున చేర్చుకున్న త్యాగమూర్తి మదర్ థెరిసా ్స జీవితం



మధర్ థెరిస్సా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ శేషయ్య

స్ఫూర్తిదాయకమని తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు.శుక్రవారం మధర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని స్థానిక లక్ష్మీపురంలోని మధర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నినాదంతోనే మానవత్వాన్ని మించిన దైవం లేదని చాటిచెప్పిన గొప్ప త్యాగమూర్తి మదర్ అని కొనియాడారు.ఆమె సేవలకు మెచ్చి భారత ప్రభుత్వం అత్యున్నతమైన భారతరత్న పురస్కారంతో సత్కరించిందన్నారు.ఆమె ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని కీర్తించారు.ఈ సందర్భంగా అనాథలకు పండ్లు పంపిణీ చేశారు.

# శ్రావణమాస వరలక్ష్మీ వ్రతాలు

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 26, ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేట శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన పూజారి మర్రిపాటి ప్రసాద్ ఆధ ్వర్యంలో శ్రావణమాస చివరి శుక్రవారం ఉదయం అభిషేకాలు ప్రత్యేకాలంకరణ విశేష పూజలు నిర్వహించారు.అనంతరం విశేషంగా పాల్గొన ్న సువాసినులచే వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.సువాసినులచే రుత్విక్కులు వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.విశేష హారతులు,ప్రత్యేకంగా నక్షత్ర హారతి,మంత్రపుష ్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి మాట్లాడుతూ శనివారం లక్ష గాజుల పూజ,పూర్ణాహుతి,విశేష అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.స్థానిక సిద్దార్థనరగ్‌లోని శ్రీ కనకమహాలక్ష్మీ ఆలయంలో చివరి శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో విశేషంగా పాల్గొన్న సువాసినులచే వరలక్ష్మీ వ్రతాలు,శ్రీ కనకమహాలక్ష్మీకి ప్రత్యేకాలంకారం విశేష పూజలు వేదమంత్రాల నడుమ రుత్విక్కులు నిర్వహించారు.మహాహారతి,మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.

# తెలుగుజాతి కీర్తిపతాకను ఎగురవేసిన న్యాయకోవిదుడు జస్టిస్ ఎన్.వి.రమణ

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 26, ప్రభాతవార్త :**

జస్టిస్ ఎన్.వి.రమణ మనదేశ సర్వోన్నత న్యాయస్థానంలో తెలుగుజాతి కీర్తిపతాకాన్ని ఎగరేసిన న్యాయకోవిధుడని,ఆయన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా అవగాహన సంస్థ ప్రత్యేకంగా వారిని అభినందిస్తుంది.48వ భారత న్యాయమూర్తిగా సంవత్సరం నాలుగునెలలపాటు సేవలందించిన మన తెలుగుతేజం న్యాయవ్యవస్థలో ప్రగతికి బీజాలు వేయడం తెలుగువారందరికీ గర్వకారణమని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.సుప్రీంకోర్టులో 8సంవత్సరాలపాటు సుదీర్ఘకాలం న్యాయమూర్తిగా పనిచేసిన రమణ తన పదవీకాలంలో 657బెంచ్‌ల్లో పనిచేసి 174తీర్పులిచ్చారని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది.సుప్రీంకోర్టు జడ్జిలను వారి ఆస్తులను ఆర్టీఐ పరిధిలోనికి తీసుకురావడం,గృహిణి సేవలు ఆఫీసులో ఉద్యోగంచేసే భర్త పనితో సమానమనే కీలకతీర్పుతో ప్రజాస్వామ్య పరిరక్షణకై రమణ చారిత్రాత్మక తీర్పు లిచ్చారని,రాజద్రోహంకు సంబంధించిన ఐపిసి సెక్షన్ 124ఎ నిలుపుదల చేశారని అవగాహన సంస్థ కొనియాడింది.సిజెఐ రమణ హయాంలో 100మంది హైకోర్టు జడ్జిలు,ఐదుగురు సుప్రీంకోర్టు జడ్జిలుగా నియమితులయ్యారని,పదవీ విరమణ అనంతరం కూడా సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉంచే ప్రయత్నాలను కొనసాగించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# గుంటూరు వార్త

## నూతన వ్యవస్థాపకాలకు సంబంధించిన అంశంపై అవగాహన సదస్సు

**గుంటూరు విద్య, ఆగష్టు 26, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార ్మసీ కళాశాల్లో దేశంలోని బహుళజాతి ఔషద సంస్థలు,స్వదేసి ఔషద రంగంలోనూతన వ్యవస్థాపకాలకు సంబంధించిన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక ్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధి ప్రణీత్ బత్తుల,టైమ్స్ సంస్థ అధినేత,ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీని సాదరంగా ఆహ్వానించారు.ముఖ్యఅతిధి ప్రణీత్ మాట్లాడుతూ ఫార ్మసీ నిపుణులకు ఔషద తయారీ,భద్రపరచడం,పంపిణీ,పరిశోధనలు,కమ్యూనిటీ ఫార్మసీ రంగాల్లో ఉపాధి అవకాశాలను గురించి విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.10సంవత్సరాల అనుభవంతో టైమ్స్ ఫార్మసీ సంస్థను స్థాపించి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మదుసూదనరావు,వైస్ ప్రిని ్సపాల్ డాక్టర్ కె.రవికుమార్,తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని ప్రతి గడపకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**పొన్నూరు, ఆగష్టు 26,ప్రభాతవార్త:** సంక్షేమాన్ని ప్రతి గడపకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని నాల్గవ వార్డులో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నుంచి జీబీసీ రోడ్డులో గాంధీ బొమ్మసెంటర్, తోటమ్మతల్లి దేవాలయం మీదుగా కూరగాయల మార్కెట్ వరకు పాదయాత్ర చేశారు. నాల్గవ వార్డులు ప్రజల సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని, అవి ఏ మేరకు లబ్ది చేకూర్చాయో తెలుసుకోవడం, ఇంకెవరైనా అర్హులై ఉండి పథకాలు అందకపోతే వారికి అందించడం వంటివి చేపట్టేందుకే గడప గడపకు మన ప్రభుత ్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. గడప గడపకు తిరిగే సమయంలో ప్రజలు ఏమైనా సమస్యలు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత వరకు అక్కడిక క్కడే పరిష్కరించడం వంటి చేస్తున్నట్లు చెప్పారు. పథకాలకు సంబంధించిన సమస్యలైతే వారు ఏ పథకానికి అర్హులో పరిశీలన చేసి వారికి పథకాలు అందించే విధంగా చూస్తున్నట్లు చెప్పారు. ఇక అభివృద్ధికి సంబంధించిన, ఇతరత్రా సమస్యలు అయితే వాటిని కూడా పరిష్కరించేందుకు ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో ఆయా పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఏది ఏమైనా సంక్షేమాన్ని అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. సచివాలయాల వల్ల పాలన సులభమవుతుందన్నారు.



)గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలను అందజేస్తున్న కలెక్టర్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

సచివాలయంలో అన్ని శాఖలకు సంబంధించిన ప్రతినిధులు ఉంటార న్నారు. వారికి సమస్యలను తెలియ జేస్తే పరిష్కారం సులభమవుతుందన్నారు. సచివాలయా ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురి వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల కు పరిష్కారాన్ని అక్కడికక్కడే చూపించారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలను ఇప్పటికే 95శాతం మేర అమలు చేశారన్నారు. జగన్మోహనరెడ్డి పాలనను చూసి ప్రజలు మళ్ళీ జగన్మోహనరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, నాయకులు దాసరి నారాయణ రావు, ఆకుల వెంకటేశ్వరరావు, జాలాది యానాది రావు, యర్రంశెట్టి రామకృష్ణ, అంబటి వెంకటేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడిన దొంగ అరెస్ట్

**- రూ.22 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ**

**గుంటూరు క్రైం, ఆగష్టు 26, ప్రభాతవార్త:** గృహాల్లో చోరీలతో పాటుగా ఆటోను అపహరించి సొమ్ముచేసుకునే దొంగను కొత్తపేట పోలీసులు, జిల్లా నేరవిభాగం పోలీసులుఅరెస్ట్ చేశారు. అతని నుంచి సుమారు రూ.22 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారంఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అరిఫ్ హఫీజ్



వెల్లడించారు. ఈనెల 20వ తేదీన గుంటూరు నెహ్రూనగర్ 5/1 లైన్‌కు చెందిన అడ్డగిరి నాగలక్ష్మి కుటుంబ సభ్యులు తలుపులకు తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. తలుపుల తాళాలు తెరచిఉన్నట్లు గుర్తించిన ఫిర్యాది బావ సత్యనారాయణ 21న వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే బాధిత కుటుంబ సభ్యులు హుటాహుటిన గుంటూరు బయలుదేరి వచ్చారు. ఇంట్లోకి వెళ్లి బెడ్ రూంలోని కబోర్డు పరిశీలించగా దానిలో దాచిన సుమారు 330 గ్రాముల బంగారు ఆభరణాలుతో పాటుగా 2.6 కేజీల వెండి వస్తువులు కన్పించలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా గుంటూరు మంగళదాస్ నగర్ ఒకటో లైనుకు చెందిన షేక్ ఇబ్రహీంగా గుర్తించి అరెస్ట్ చేశారు. అతని నుంచి మొత ్తం బంగారం, వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అగంతకునిపై గతంలో కొత్తగూడెంలో 4 ఆటోలు, గుంటూరు పెదకాకాని పరిధిలో ఒక ఆటో, నగరంపాలెం స్టేషన్ పరిధిలో ఒక ఆటో చోరీకి పాల్పడినట్లుగా కేసులు ఉన్నాయని ఎస్పీవివరించారు. కేసులో ప్రతిభ కనబరచిన ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య, నేరవిభాగం డీఎస్పీ కె.ప్రకాష్‌బాబు, కొత్తపేట సీఐ శీలం శ్రీనివాసులురెడ్డి, సీసీఎస్ సీఐ వెంకన్నచౌదరి,బి.శ్రీనివాసరావులతో పాటుగా ఎస్సైలు మధుపవన్, మీరజ్, ఎస్.శ్రీనివాసరావు, ఏఎస్సై ఆంటోని, కానిస్టేబుళ్లు శ్రీకాంత్‌రెడ్డి, ఎం.దాసు తదితరులను ఎస్పీతో పాటుగా ఏఎస్పీఎ.శ్రీనివాసరావు(నేరవిభాగం)లు అభినందించారు.

# డాక్టర్ లలితకుమారికి "గిడుగు" పురస్కారం

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 26, ప్రభాతవార్త :** సుదీర్ఘకాలంగా తెలుగుభాషకు చేస్తున్న సేవలను గుర్తించి గుడివాడకు చెందిన తెలుగు భాషా వికాస సమితి "గిడుగు" వెంకటరామ్మూర్తి పంతులు సా ్మరక పురసా ్కరం 2022కి గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎం.లలితకుమారి ని ఎంపిక చేయడం అభినందనీయమని జిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య,ఎస్.ఎం.సుభాని తెలిపారు.గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని



ఆగస్టు 29న గుడివాడలోని షా గులాబ్‌చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో గిడుగు పురస్కారాన్ని అందుకోనున్న డాక్టర్ ఎం.లలితకుమారికి గుంటూరు జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మీ,బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి,కెజె రమేష్, కోశాధికారి సయ్యద్ జానీభాషా,షేక్ ఖాశింబి,నానా,తాటికోల పద్మావతి,షేక్ బషీరున్నీసాబేగం,పింగళి భాగ్యలక్ష్మీ,బుర్రికుమార్ రాజు యక్కంటి పద్మావతి,తదితర సాహితీ ప్రియులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.తెలుగు సాహిత్యంలో విశేషకృషి చేస్తూ పలు సత్కారాలు పొందిన లలితకుమారి మా సంఘ సభ్యులు కావడం మాకెంతో గర్వకారణమని,భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిసు ్తన్నట్లు సోమేపల్లి,ఎస్.ఎం.సుభాని శుభాభినందనలు తెలిపారు.

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అవార్డు అందుకున్న మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, ఆగస్టు26,ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రముఖ ది ఎకనమిక్ టైమ్స్ సంస్థ బెస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అవార్డు ప్రకటించింది. ఇంప్లిమెంటేషన్ ఆఫ్ బిజినెస్ రీఫామ్ యాక్షన్ ప్లాన్ అండ్ లీడర్ ఇన్ డిజిటలైజింగ్ హెల్త్‌రికార్డు పేరుతో ఆ సంస్థ ఈ అవార్డును గురువారం ఢిల్లీలో ప్రధానం చేయగా దానిని మంత్రి విడదల రజిని అందుకున్నారు. దేశంలో



మరే ఇతర రాష్ట్రాలలోను లేని విధంగా వైద్య ఆరోగ్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావటం, హెల్త్ రికార్డులు డిజిటలైజ్ చేయటంలో ముందుంటంవల్లనే ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనల ఫలితంగానే వైద్య ఆరోగ్యరంగంలో ఎంతో పటిష్టంగా ముందుకు వెళుతుందన్నారు. ఆయన మార్గ ్గ నిర్దేశంలో రాష్ట్రం మరింతగా ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా వివరించారు. వివిధ రాష్ట్రాల మంత్రులతో ప్యానల్ డిస్కషన్స్‌లోనూ మంత్రి రజిని పాల్గొన్నారు. డిజిటల్ స్పేస్‌లో రాష్ట్ర ప్రభుత ్వం చేస్తున్న కృషిని అక్కడ మంత్రి రజిని వివరించారు.

# అభివృద్ధి-సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు

**- జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, ఆగష్టు 26,ప్రభాతవార్త:** అభివృద్ధి-సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళుగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేర్చారన్నారు. గత ప్రభుత్వాలు ధనిక వర్గాల సంక్షేమానికి పనిచేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి 85శాతం పేదలున్న వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. పేదలందరూ లక్షాధికారులు కావాలన్న ఉద్దేశంతోనే నవరత్నాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను బలోపేతం చేసేందుకు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలను బలోపేతం చేయడం ద్వారా పేద విద్యార్థులు మెరుగైన, నాణ్యమైన విద్య అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద వర్గాలు కార్పొరేట్ వైద్యం పొందవచ్చన్నారు. ఆర్జీకేల ద్వారా రైతులు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు తదితరాలను పొందవచ్చన్నారు. జగన్మోహనరెడ్డి చేస్తున్న సంక్షేమాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఆయనకు ఆశీస్సులు అందించాలని అంబటి కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ చలంచర్ల లక్ష్మీతులసీ సాంబశివరావు, కౌన్సిలర్ అచ్చుత శివప్రసాద్, వైకాపా సీనియర్ నాయకులు వెలుగురి శరత్‌బాబు పాల్గొన్నారు.

# అవినీతి-అక్రమాలకు కేరాఫ్ వైఎస్సార్ ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

**పిడుగురాళ్ళ, ఆగష్టు 26,ప్రభాతవార్త:** అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు కేరాఫ్‌గా వైఎస్సార్ ప్రభుత్వం నిలిచిందని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నియోజకవర్గంలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్రబాబునాయుడిని అడ్డుకోవడం వైకాపా దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమన్నారు. అన్నా క్యాంటిన్ ప్రారంభించేందుకు చంద్రబాబునాయుడు కుప్పం వెళితే ఏదో అరాచకం జరిగినట్లు టిడిపి నాయకులను కొట్టడం, ఫ్లెక్సీలను చించిపారేయడం, అన్నా క్యాంటిన్‌ను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. వైకాపా మూడేళ్ళలో నియోజకవర్గంలో రెండు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

వేల ఎకరాల్లో అక్రమ మైనింగ్ జరిగిందన్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. అవినీతి దాహంతో వైకాపా నాయకులు చేసిన దుర్మార్గమైన అక్రమ క్వారీయింగ్‌కు గుంతలో పడి ఏడుగురు పిల్లలు చనిపోయిన ఆ పిల్లల ప్రాణాలను తిరిగి తీసుకొచ్చి ఇవ్వగలరా..? అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంలో వడ్డెర సంఘాలకు క్వారీలు లీజుకు ఇప్పిస్తే ప్రశాంతంగా ఉన్న దాచేపల్లి మైనింగ్‌ను రోడ్డు మీదుకు లాగి వడ్డెర సంఘాల ప్రజలను చంపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు వడ్డెరలను రాజుల్ని చేస్తామని చెప్పి మీరు క్వారీ యజమానులు చేస్తామని చెప్పి ఈ రోజు కనీసం కూలీలుగా ఉండే పరిస్థితి లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మూడేళ్ళలో టిడిపి కార్యకర్తలను హత్య చేశారని, వారు మిమ్ముల్ని ఏం చేశారని ప్రశ్నించారు. వారు టిడిపికి పనిచేయడం నేరమా.? అన్నారు. చివరికి అక్రమ మైనింగ్ వాటాలు తేలక మీ పార్టీ వాళ్ళే రోడ్లెక్కి కొట్టుకొనే పరిస్థితికి వచ్చారన్నారు. అక్రమాలకు అడ్డాగా మార్చిన పల్నాడుని రక్షించుకోవాలంటే తప్పని సరిగా కాసు మహేష్‌రెడ్డిని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాత వార్త

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాచర్ల,మాచర్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల , పిడుగురాళ్ల టౌన్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి ,సత్తెనపల్లి టౌన్,సత్తెనపల్లి రూరల్, పత్తిపాడు , పత్తిపాడు టౌన్ , పెదకూరపాడు, పెదకాకాని

దుగ్గిరాల · నిజాంపట్నం · మేడికొండూరు, · చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

యూనిట్ కార్యాలయము

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్: 9848171767

## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి సిఎం కృషి

### -రూ.24,33లక్షల విలువైన ఉపకరణాలు పంపిణీ

**రేపల్లే, ఆగస్టు26, ప్రభాతవార్త:** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ విశేషంగా కృషిచేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమరణ తెలిపారు.స్ధానికమండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల ప ంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోపిదేవి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రూ.24.33లక్షల విలువైన 27



విభిన్న ప్రతిభావంతులను సన్మానిస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

బ్యాటరీ అపరేటర్ ట్రైసైకిళ్ల ,51 ట్రైసైకిళ్ల,26 వీల్ చైర్స్,సంకకర్రలు,చేతి కర్రలు,మొత్తం 200 మంది దివా ్యంగులకు పంపిణి చేయడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం సంస్థ అయిన ఎఎల్ఎం సీవో అధ్వర్యంలో దివ్యాంగులకు అందిస్తున్న ఈ ఉపకరణాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు.అనంతరం ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. సహాయ సంచాలకులు అర్చన మాట్లా ్డుతూ రాష్ట్రంలో అర్హులందరిక ఉపకరణాలు అందిస్తున్నట్లు ్ల అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి శాసనసభ్యులు,దేవినేని మల్లికార్జునరావు,ఎంపిపి పి సుశీల,ఉపాధ్యక్షురాలు ఆర్ నె్రహాలక్ష్మికుమారి,ఎంపిడివో మల్లికార్జునరావు,మున్సి పల్ కమీషనర్ విజయసారధి,తహాశీల్దార్ జాన్ పీటర్,ఆర్‌డివోపార్ధసారది,మున్సి పల్‌చైర్‌పర్స న్ కట్టా మంగా,వైస్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్,విశ్వనాద్‌గుప్త,దివ్యాంగుల నాయకులు శీలంభరత్,చల్లా రామయ్య,అరుణ, మురళీకృష్ణ,సర్పంచ్‌లు,కౌన్సి లర్‌లు,వైసిపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పట్ల ప్రజలో విశ్వాసం పెరిగింది

**రేపల్లె, ఆగస్టు26, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమరణ అన్నారు. మండల పరిదిలోని వేజళ్ళవారి లంకలో శుక్రవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పదకాలు అందిస్తుందన్నారు.గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రతి ఒక్కరితో ప్రభుత్వం పధకాలు అందుతున్నాయా లేదా అని అడిగితెలుసుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నేతన్నలకు నేతన్న నేస్తం పదకం ద్వారా ఆర్ధికసహాయాన్ని అందించటంజరిగిం దన్నారు.ఏడాదికి మగ్గం ఉన్న నేతన్నకు రూ.24వేలు అందిస్తున్నామన్నారు.ప్రతి పక్షనేత చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో ప్రభుత్వం పై విమర్శలు చేయడం చూస్తుంటే దయ్యాలు వేదాలను వల్లిస్తున్నట్లుందన్నారు. రానున్న ఎన్నికల్లో కుప్పంలో వైసిపిజెండా ఎగురుతుందని ఆయన విశ్వాసంవ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ప్రతి పక్షాలు చేసే విమర్శలను నమ్మె స్థితిలో లేరన్నారు.ప్రతిపక్షనేత తన వయస్సు ను కూడా మర్చి ఇష్టాను సారంగా భాషను మాట్లాడటం ఆయన విజ ్ఞతకు సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసిపి అద్యక్షులు గాదే వెంకయ్య బాబు,నాయకులు మెడికొండ సుధాకర్,చంద్ర హాసరావు,బోర్రా శ్రీనివాసరావు,సర్పంచ్‌లు వైసిపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమరణ

## ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలి

**కొల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రైతులు సాగు చేస్తున్న ప్రతి ఎకరం ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి పి జెన్నెమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక ఎఓ కార్యాలయంలో గ్రామ ఉద్యాన సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులకు మాత్రమే ఎరువులు ఇవ్వాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్‌లోఎలాంటి అవకతవకలు జరిగినా , పంటపొలంలో పంట నమోదు చేయకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సున్నా వడీ పంట రుణాలు, పంట నష్టపరిహారం, ప్రధానమంత్రి ఫసల్‌భీమా యోజన, పంటల భీమా పథకం పొందాలంటే ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరనా ్నరు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ బి హనుమంత్‌నాయక్, ఎఓ ఆర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వాహనం ఢీ కొని మహిళ మృతి

**కొల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీ కొని మహిళ మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శుక్రవారం ఎఎస్ఐ అరు ్జనరావు తెలిపిన వివరాల మేరకు ఆలపాటి నగరం గ్రామానికి చెందిన ఇంటూరు సిరోమనమ్మ(56)ను గుర్తు తెలియని వాహనం ఢీ కొని మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి చిన్న కుమారుడు ఇంటూరి భాగ్యరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్జునరావు తెలిపారు.

## పాఠశాలలను అభివృద్ధి చేయాలి

**కొల్లిపర, అగస్టు 26 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవటంతో పాటు పాఠశాలలను కూడా అభివృద్ధి చేయాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం మండల



కేంద్రం కొల్లిపర విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నాడు-నేడు పనులు పూర్తి చేయటానికి ప్రధానోపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయుడు గణేష్,సీఆర్పీ పిడపర్తి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

**కొల్లిపర, అగస్టు 26 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికితీసేందుకే ప్రభుత్వం క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆయన ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుంటే గెలుపు దిశలో పయనించవచ్చన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## రెవిన్యూ సమస్యలపరిష్కారంలో తహాశీల్దార్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్

### - స్పందన ఆర్జీలను సక్రమంగా పరిష్కరించడం లేదు

**బాపట్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** రెవిన్యూ సమస్యల పరిష్కారంలో తహాశీల్దార్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హెచ్చరించారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశా న్నినిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు,సర్వే,సరిహద్దుల సమస్యల పరిష్కారంలోరెవిన్యూ అధికారులు జాప్యం చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. స్పందనలో ప్రజలనుంచి వచ్చిన ఆర్జీలు సక్రమంగా పరిష్కరించటం లేదని తీవ్ర అసహానం వ్యక్తం చేశారు.కేవలం 8రోజుల్లో పరిష్కరించాల్సి న అర్జీలను 90 రోజులు గడిచినా పట్టించుకోవడం లేదని అమె అగ్రహం వ్యక్తంచేశారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా 17అంశాలలో గడిచిన నాల్గు నెలల్లో రెండు లక్షల9వేల 773 ఆర్జీలు నమోదు అయ్యాయ న్నారు. ప్రతి గ్రామానికి విఆర్‌వోలు ఉన్నప్పటికి గడువులోగా ఆర్జీలను ఎందుకు పరిష్కరించటం లేదని తహాశీలా ్దర్‌లను ప్రశ్నించారు. నాణ్యత గా పరిష్కరించకపోవడంతోనే 181 ఆర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. ఆర్జీల పరిష్కారంలో పొరులతో తహాశీల్దార్ సెల్ఫీలుదిగి స్ప ందన పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు.ఈ ప్రక్రియలో 18 శాతంమే తహాశీల్దార్‌లు పనిచేయడం పట్ల అమె అసహానం వ్యక్తంచేశారు.సర్వేయర్‌లు ,తహాశీల్దార్‌ల అధీనంలోనే పనిచేయాల్సి ఉంటుందని ఆమె స ్పష్టం చేశారు.సచివాలయాల ద్వారా నమోదు అయినస్పందన అర్జీలను48 గంటలలో పరిష్కరించాలని అదేశించారు.ప్రతి రోజుసాయిత్రం 3 నుంచి 5 గంటల వరకుసచివాలయాల్లోనే ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.రెవిన్యూ అధికారులు అప్రమత్తంగా విధులునిర్వహించాలన్నారు. అదికారుల పై పిర్యాదులు వస్తే తక్షణమే చర్యలు తప్పవన్నారు.తహాశీల్దార్‌లు నిజాయితిగా పనిచేయాలని తమ అధికారాలను దుర్వినియోగం చేయరాదన్నారు.కారంచేడు,మార్టూరు మండలాల్లో రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలివెలుతున్నాయనే ఆరోపణల పై దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వం ప్రాధాన్యత భవన నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.మిగిలి పోయిన భవనాలను రెండు రోజుల్లో ప్రారంభించాలన్నారు గ్రామాల్లో నీటిపన్ను వసూళ్ళ పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావుతెలిపారు.అక్రమ లేఅవుట్ల క్రమబద్ధికరణ అంశాలనుపరిశీలించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన 179 లే అవుట్‌లకు విధించిన జరిమానాలు కట్టించి చట్టబద్ధం చేయడానికిచర్యలు తీసుకోవాలన్నారు.ఓటరు గుర్తింపు కార్డులనుఅధార్ అనుసందానం చేసే ప్రక్రియ నవంబర్‌లోగా పూర్తి చేయాలని అదేశించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల,చీరాల,రేపల్లే అర్‌డివోలు రవీందర్,పి సరోజిని,జగన్నాద పార్ధసారది,తహాశీల్దార్‌లు,సర్వేయర్‌లు పాల్గోన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

## పోలీసు సంక్షేమానికి పెద్ద పీట వేస్తాం

### -పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోలీసు గ్రీవేన్స్ డే

**బాపట్లరూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు సిబ్బంది సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యంగా పోలీసు గ్రీవేన్స్‌డేను నిర్వహించి పోలీసు సంక్షేమానిక పెద్ద పీత వేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్ధానిక ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సిబ్బంది యొక్క



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

వృత్తిపరమైన,ఆరోగ్యపరమైన,వ్యక్తిగతమైన సమస్యల పరిష్కారానికి పోలీసు ప్రధాన కార్యలయంలో గ్రీవేన్ స్డే నునిర్వహించటం జరిగిందన్నారు.ఈ గ్రీవెన్స్‌డే లో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బ ందిపాల్గోని వారిసమస్యల గురించి స్వయంగా జిల్లా ఎస్పీతో విన్నవించుకోవచ్చునన్నారు .గ్రీవెన్స్‌డే లో పాల్గోన్న సిబ్బ ందిసమస్యలను సానుకూలంగా విని సమస్యల పరిష్కారానికి తగిన సలహాలు సూచనలు అందించటం జరుగుతుందన్నారు.ఇతరసమస్యల గురించి డిపివో అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు.సిబ్బ ంది యొక్కసంక్షేమంలో బాగంగా ప్రతి నెల చివరి శుక్రవారం పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున ్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలోని పోలీసు సిబ్బందికి ఎటువంటి సమస్య ఉన్నా ఈ గ్రీవెన్స్‌డే ను సద్వినియోగం చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.గ్రీవెన్స్‌డేలో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం పై ప్రత్యేక దృష్ఠిసారించి గ్రీవెన్స్‌డేను మరింత సమర్ధవంతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.పోలీసు సిబ్బ ంది సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్,ఎ సె క్షన్ సూపర్నిడెంట్ షేక్ కరిముల్లా ఖాసిం,డిపివో సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటాం

**బాపట్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుకుంటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్ ్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్ధానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఇటివల మరణించిన హెడ్‌కానిస్టేబుల్ సతీమణికి విడోఫండ్,ఫ్లాగ్‌ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మేదరమెట్ల పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ అహ ్మద్‌బాషా రోడ్డు ప్రమాదంలో మరణించటం జరిగిందన్నారు.మృతుని కుటుంబానికి విడోఫండ్,ఫ్లాగ్‌ఫండ్‌చెక్కులను అందించామన్నారు.అనంతరం మృతుని బార్య అయిన షేక్ షరీఫ్ ను కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెసుకున్నారు.అంకితభావంతో విధులు నిర్వహించే సిబ్బ ంది మృతి చెందడం బాధాకరం అన్నారు.పోలీసుసిబ్బ ంది కుటుంబానికి ఎళ్ళవేలలా పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు.ఎటువంటి సమస్య ఉన్నా తనను స్వయంగా కలవవచ్చునని భరోసా కల్పించారు.విధులు నిర్వహించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు.ఉద్యోగం నిత ్యం సవాళ్ళతో వత్తిడితో కూడుకున్న కావున సిబ్బంది అందరూ మానసికంగా శారీరకంగా,ఆరోగ్యపరంగా దృడంగా ఉండాలన్నారు.ముఖ ్యంగా సిబ్బ ంది ద్విచక్రవాహనాల పై ప్రయాణించే సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.ప్రజల కోసం పోలీసు సిబ్బ ంది కుటుంబ సభ్యులను వదిలేసి ఉద్యోగాలు చేస్తుంటామని కాని మనం కూడా విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తే మన కుటుంబ సభ్యులు నిచ్చింతగా ఉంటారన్నారు.బాపట్ల జిల్లా పోలీసు అంటే మొత్తం ఒకే కుంటుంబమని ఎవ్వరికి ఎప్పుడే ఏటువంటి అపద వచ్చినా ముందుండి సహాయం చేస్తామని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్నిడెంట్ కె.రాధిక,తదితరులు పాల్గొన్నారు.



మరణించిన పోలీసు కుటుంబాలకు నగదు చెక్కును అందిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

## మందపాటిని కలిసిన వైకాపా నాయకులు

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావును వైకాపా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మందపాటి ఛైర్మన్ అయ్యాక పట్టణానికి వచ్చిన సందర్భంలో నాయకులు కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మందపాటి నాయకులతో వైకాపా ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న పథకాలు ఏ మేరకు ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపట్ల ఏమనుకొంటున్నారన్న విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా నాయకులు ప్రజల్లో జగన్మోహనరెడ్డి పట్ల అభిమానం పెరుగుతుందన్నారు. అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు మరింత ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర లీడర్ బోయిన శివనాగరాజు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య తదితరులున్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అని చాటి చెప్పిన మానవతామూర్తి, సేవా స్ఫూర్తి, నోబుల్ శాంతి అవార్డు గ్రహీత మదర్ థెరిస్సా మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చేసిన సేవలను వివరించారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అవలవరచుకొని సేవా తత్పరతతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెప్పాలి

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలను నెరవేర్చలేక తోక ముడిచిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెప్పాలని టిడిపి మండల పార్టీ నాయకుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. మండల పరిధిలోని సీతారామపురంలో జరిగిన బాదుడే బాదుడే కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన కరపత్రా లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజలను ఎలాంటి ఇబ్బందులకు గురిచేస్తుందో వివరించారు. ప్రభుత్వం అన్ని అబద్దాలు చెప్తుందన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తే ప్రతిపక్ష పార్టీలపై, నాయకులపై, సానుభూతి పరులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో వైకాపాను ఓడించేందుకు, టిడిపికి అధికారాన్ని కట్టబెట్టేందుకు ప్రజలందరూ ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రు రామారావు, మొవ్వా వెంకటకృష్ణ, చలమశెట్టి సీతారామయ్య, లక్ష్మీనారాయణచౌదరి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలి

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ముస్లీంల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్తపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్బన్ సిఐ శరత్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త శాంతికి ప్రతిరూపమని, సామరస్యానికి ప్రతీకని ఆయనపై ఇలాంటి వ్యాఖ్యలు తగదని తెలిపారు. రాజాసింగ్ పదే పదే ముస్లీంలను అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని కేవలం రాజకీయ లబ్ది కోసమే మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. ఇలాంటి ఏ మతంలో ఉన్నా కఠిన చట్టాలు తీసుకువస్తే ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా ఆయనను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఆటోనగర్ అధ్యక్షుడు, ముస్లీం సభ్యులు, ముస్లీం అన్నీ సంఘాల నాయకులు, మసీదుల మత పెద్దలు పాల్గొన్నారు.



అర్బన్ సిఐ శరత్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లీం నాయకులు

## సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధించాలి

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మండలంలోని అధికారులంతా సమన్వయంతో పనిచేసి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో చేపట్టాల్సి న అభివృద్ధి కార్యక్రమాలపై, గ్రామాల్లో కల్పించాల్సి న మౌలిక వసతులపై చర్చించారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వం పాలనను





గ్రామస్థాయిలోకి తెచ్చిందన్నారు. సచివాలయ సిబ్బంది అంకితభావం తో పనిచేసి ప్రభుత్వానికిమంచి పేరు తెచ్చే విధంగా చూడాలన్నారు. సర్పంచులు, ఎంపిటిసీలు అభివృద్ధిపై దృష్టి పెట్టి అభివృద్ధి వైపు దూసుకెళ్ళే విధంగా చూడాలన్నారు. అదే విధంగా సంక్షేమ పథకాలకు అర్హులున్నట్లయితే వారికి పథకాలు అందజే విధంగా ఎంపిటీసీలు కృషి చేయాలన్నారు. అధ్యక్షత వహించిన భవనం పద్మలీల మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుంగా పంచాయితీ సిబ్బంది దృష్టి సారించాలన్నారు. శుద్ధజలాన్ని అందించాలన్నారు. జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణాలు ప్రతి ఒక్కరూ చేపట్టే విధంగా ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని కోరారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథ కాలను వివరించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ పూషడపు శివ సు బ్రహ్మణ్యం, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ బిఎం శేషమాంబ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య పాల్గొన్నారు.

## సూదావారిపాలెంలో డ్రైనేజి, కల్వర్టుల పరిశీలన

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** పట్టణంలో గురువారం సాయంత్రం కురిసిన బారీ వర్షానికి పట్టణంలో అనేక ప్రాంతాలు జలమలమయ్యా యి. శుక్రవారం పట్ట ణంలోని ఆర్‌వియస్‌సివియస్ రోడ్డులోని చలం అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న ప్రాంతాలను, మరియు సూదావారి పాలెం ఎరియాలో ఉన్న ప్రాంతాలను మున్సి పల్ ఛైర ్మన్ షేక్ రఫాని పరిశీలించారు. అనంతరం అక్కడ డ్రైనేజీలలో, మరియు కల్వర్ట్‌లలో నిల్వ ఉన్న నీటిని మున్సి పల్ సిబ్బంది ద్వారా క్లియర్‌చే యించి సమస్యను పరిష్క రించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, మున్సి పల్ కో ఆప్షన్‌మెంబర్ పోలిశెట్టి మస్తాన్, శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఆస్మాయిల్, మాజీ మున్సి పల్ ఛైర్మన్ మాజేటి వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, శ్రీనివాసరావు, కిరణ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మేడూరి సురేష్ భౌతిక కాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండలంలోని కావూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మేడూరి సురేష్ శుక్రవారం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న మున్సి పల్ ఛైర్మన్ షేక్ రఫాని శుక్రవారం కావూరు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి మేడూరి సురేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తన ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ తో పాటు పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం మరియు గ్రామ వైసిపి పార్ట్ీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో యువకుని మృతి

**చిలకలూరిపేట, ఆగసు ్ట26, ప్రభాతవార్త:** మండలంలోని పసుమర్రు గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా పర్చూరు గ్రామానికి చెందిన దుద్దుకూరు రవి పసుమర్రు ఉప విద్యుత్ కేంద్రం ఎదురుగా రోడ్డు దాటే క్రమంలో గుర్తు తెలియన వాహనం ఢీ కొట్టి వెళ్లగా అతనికి తీవ్రగాయాలు అవ్వగా అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రూరల్ సిఐ వై అచ్చయ్య, యస్ఐ రాజేష్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహన్ని పొస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత ్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సిఐ వై అచ్చయ్య తెలిపారు.

## యద్దనపూడి వీరయ్య భౌతికదేహనికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండలంలోని గొట్టిపాడు గ్రామానికి చెందిన యద్దనపూడి వీరయ్య శుక్రవారం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న మున్సి పల్ ఛైర్మన్ షేక్ రఫాని శుక్రవారం గొట్టిపాడులోని వారి నివాసానికి వెళ్లి యద్దనపూడి వీరయ్య భౌతికదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ రఫానీతో పాటు బాబు, మరియు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రాజానగర్‌లో కార్డన్‌సెర్చ్

**దుర్గి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** రాజానగర్, నిదానంపాడు గ్రామాలలో గురువారం పోలీసులు కార్డన్‌సెర్ చ్ నిర్వహించారు. కారంపూడి రూరల్ సి.ఐ జయకుమార్ ఆధ ర్వర్యంలో దుర్గి, కారంపూడి, రెంటచింతల యస్.ఐలు పాల్‌రవిందర్, రామాంజనేయులు, సమీర్‌భాషాలు సిబ్బందితో



గ్రామస్తులతో మాట్లాడుతున్న సి.ఐ జయకుమార్

గ్రామంలోని ఇంటింటిని సోదాలు నిర్వహించారు. మారణాయుధాలు ఉన్నాయమోనని తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీపై తనిఖీలు చేపట్టారు. అనుమానం ఉన్న ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఐదు ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేకపోవటంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై పలు సూచనలు చేశారు. నాటుసారా తయారీ చేసినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బ్యాంకు ఓటీపిల మోసాలపై, లోన్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. చిన్న చిన్న వివాదాలుంటే అవి పెద్దవి చేసుకోకుండా స్థానికంగానే పరిష్కరించుకోవాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు. కొత్త వ్యక్తుల సంచారం వుంటే తమకు తెలియ చేయాలని సూచించారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత

## - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులు

**విజయపురిసౌత్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ రేంజ్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ నందు, రహదారి మార్గంలో వన్య ప్రాణులకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకున్నట్లుగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులు వెల్లడించారు. విజయపురిసౌత్ లాంచీ స్టేషన్ వద్దకు చేరుకున్న ఆయన తెలంగాణ లాంచీలు తమ ఆదాయం నుండు 40 శాతం ఫారెస్ట్ కి అప్పచెబుతున్నారని,



మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులు

అలాగే ఆంధ్ర సరిహద్దులో ఉన్న ఆంధ్ర టూరిజం లాంచీ స్టేషన్ నుండి కూడా 40 శాతం ఖర్చుని ఫారెస్ట్ రేంజ్ అప్పగించాలని మేనేజర్‌కు తెలియజేశారు. అలాగే ఇటీవల నాగార్జునకొండలో ఈ మధ్య అడవి పందుల సంచారం చాలా ఎక్కువగా ఉన్నాయని విషయం తెలుసుకొని రావడం జరిగిందన్నారు. వాటిని నిర్మూలించడానికి మ్యూజియం దగ్గరలో సి.సి.కెమేరాలు ఏర్పాటు చేసి త ద్వారా అవి ఎక్కడెక్కడ సంచరిస్తున్నాయో తెలుసుకొని వాటిని పట్టేందుకు రంగం సిద్ధం చేస్తామన్నారు. అలాగే సాగర్ టీ జంక్షన్ వద్ద ఉన్న అటవీశాఖ చెక్‌పోస్ట్‌ను, శిరిగిరిపాడు చెక్‌పోస్ట్ నందు నెలకు సుమారుగా రూ.9 లక్షల ఆదాయం లభిస్తుందన్నారు. రహదారి వెంట వెళ్ళే ప్రయాణికులు, పర్యాటకులు తినుబండారాలు, ఆహార పదార్థాలు ప్రయాణిస్తున్నప్పుడు కోతులకు రోడ్డు మీద కవర్లు విసిరితే జరిమానా విధిస్తామన్నారు. అలాగే అటవీశాఖ చెక్‌పోస్ట్ వద్ద రుసుం చెల్లించిన తర్వాత ఖచ్చితంగా తగు రశీదు పొందాలన్నారు. రశీదు ఇవ్వనిచో ఫిర్యాదు చేయాలన్నారు. పర్యావరణను రక్షించుకోవడం, వన్యప్రాణులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.విజయనిర్మలా, స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ ఎస్.కె.ఖాశిం, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నా కాంటీన్ పై దాడి దుర్మార్గం

## -జిల్లా టిడిపి అధ్యక్షులు జివి ఆంజనేయులు

**నరసరావుపేట టౌన్, జూలై25 ప్రభాతవార్త :** కుప్పంలో అన్న క్యాంటీన్ పై దాడి దుర్మార్గమని జిల్లా టిడిపి అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. గురువారం స్దానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీకి చెందిన వారు ఇటువంటి చర్యలకు దిగి పేదవాడి ఆకలి పై దెబ్బ కొట్టారని విమర్శించారు. అదే విధంగా మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకునేందుకు ప్రయత్నించటం ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. పేదల ఆకలి తీర్చేందుకు వీలు లేదని వైకాపా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం దారుణంగా ఉందన్నారు. జెడ్‌ప్లస్ భద్రతలో ఉన్నమాజీ సిఎం చంద్రబాబుని ఇలా చేయటం చూస్తే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని స్పష్టం అవుతుందన్నారు. కుప్పంలో చంద్రబాబు పర్యటనకు పోలీస్‌లు ఎందుకు రక్షణ కల్పించ లేకపోయారని ప్రశ్నించారు. టిడిపికి ప్రజలలో ఆదరణచూసి వైకాపాకు వణుకు పుడుతుందన్నారు. కుప్పంలో జరిగిన దాడిపై కఠిన చర్యలు తీసుకోకపోతే తగిన విధంగా తమ పార్టీ బుద్ధి చెప్పుతుందని జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు హెచ్చరించారు.



# మదర్ థెరిస్సా జయంతి సేవ కార్యక్రమాలు

**నరసరావుపేట టౌన్, జూలై25 ప్రభాతవార్త :** మదర్ థెరిస్సా జయంతి వేడుకలను పురస్కారించుకుని స్దానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ కార్యక్రమంలో పాల్గొని



రోగులకు పండ్లు అందించి మాట్లాడారు. మదర్‌థెరిస్సా జయంతి వేడుకలనిర్వహణ సంతోషమని తెలిపారు. గర్భిణీలకు , బాలింతలకు సేవలందించటంతో పాటు 27వరకు కార్యక్రమాలుకొనసాగుతాయని పేర్కొన్నారు. మదర్‌థెరిసా స భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని డాక్టర్ సింగరాజు సాయికృష్ణ,దుర్గాబాబు, గోదా రమేష్, రవి తదితరులు అన్నారు.

# వినాయక చవితి పందిళ్లకు ముందుస్తు అనుమతి తప్పనిసరి

## -జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి

**నరసరావుపేట, జూలై25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో వినాయకచవితికి సంబంధించి నిర్వహించాల్సి న నిబంధనలు, తీసుకోవాల్సి న జాగ్రత్తలు, అనుమతులు గురించి ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పందిళ్ళకు సంబంధిత స్టేషన్‌లలో ఎస్‌హెచ్‌వో అనుమతి, 5గురికంటే ఎక్కువుగా కమిటి ఉండాలని పేర్కొన్నారు. అక్కడ జరిగే అవాంఛనీయ సంఘటనలకు పూర్తి బాధ్యత నిర్వహక కమిటికి ఉంటుందన్నారు. మండపాల ఏర్పాటుకు స్దల అనుమతులు తీసుకోవాలని, ఉత్స వాలు నిర్వహించే రోజు నుండి నిమజ్జన తేదీలు తెలపాలని పేర్కొన్నారు. పందిళ్ల వద్ద అసభ్య నాట్యప్రదర్శనలకు అనుమతులు, డిజేలుఉండబోవని తెలిపారు. లౌడ్ స్పీకర్లు ఉపయోగించవద్దని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాలంటీర్లు ఏర్పాటు చేసుకోవాలని, ఎద్దైన చట్ట వ్యతిరేక సంఘటనలకు అవకాశం ఉంటే ముందుస్తుగా పోలీస్‌లకు తెలపాలని ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ బిందు మాధవ్ పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఎల్లమందలో సచివాలయం ఆకస్మిక తనిఖీ

**నరసరావుపేట, జూలై25 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలంలోని ఎల్లమంద గ్రామ సచివాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ ఆకస్మికంగా తనీఖీ చేసారు. ఈ సందర్భంగా



ఎల్లమంద సచివాలయంలో జిల్లా కలెక్టర్ శివశంకర్

ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కారించాలని అన్నారు. ఇంటి పన్నులు కలెక్షన్, కోవిడ్ వ్యాక్సీనేషన్, మహిళా పోలీస్ విధులు పరిశీలించారు. వారి నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి వారం ఒక సచివాలయాన్ని సందర్శించటం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ-క్రాప్ బుకింగ్ పనితీరును పరిశీలించి సూచనలు చేసారు. సెప్టెంబర్15 నాటికి జిల్లాలో ఆరు లక్షల ఎకరాలకు ఈ-క్రాప్ చేయాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. కార్యక్రమలో జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ వెంట అధికారులు మురళితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం బిపి మండల్ యాదవ్ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, జూలై25 ప్రభాతవార్త :** స్దానిక ఎన్‌జివోహోంలో గురువారం మాజీ సిఎం బిందేశ్వర ప్రసాద్ యాదవ్ 104వ జయంతి వేడుకలను జిల్లా ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు ఏపి మధుకుమార్, ప్రధాన కార్యదర్శి బి రాము, నాయకులు టి శ్రీనివాసరావు, పులి శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొని మాట్లాడారు. బిందేశ్వర్ ప్రసాద్ బలహీనవర్గాల వారి కోసం చేసిన కార్యక్రమాలను వారు గుర్తు చేసారు. సమాజంలో 50శాతం ఉన్న బిసీలకు విద్యా, ఉద్యోగాలలో తగిన వాటా ఇవ్వాలని ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేసారు.



కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు

# పాలకులకు కార్మికుల సమస్యలు పట్టటం లేదు

**నరసరావుపేట, జూలై25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో పాలకులకు కార్మికులను, ప్రజలను పట్టించుకునే పరిస్దితిలేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు



కార్మికులతో మాట్లాడుతున్న డాక్టర్ అరవిందబాబు

విమర్శించారు. గురువారం పట్టణంలో ఆయనపర్యటించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలను ప్రభుత్వం అదుకునే పరిస్దితి లేదని అన్నారు. కరోనా సమయంలో సామాన్యులకు పాలకులు ఎవ్వరూ అందుబాటులో లేరని ఆరోపించారు. రాష్ట్రంలో పేదల బతుకులు మారేందుకు ప్రభుత్వం ఎమీ చేయటం లేదని విమర్శించారు.తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని డాక్టర్ అరవిందబాబు వారికి పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌ను భర్తరఫ్ చేయాలి

**నరసరావుపేట టౌన్, జూలై25 ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ నుండి ఎమ్మెల్యే రాజాసింగ్‌ను భర్తరఫ్ చేయాలని ఎంఐఎం, ముస్లిం సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. గురువారం స్దానిక మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నాయకులు మస్తాన్‌వలి, జిలాని ఉదయగిరి వెంకటస్వామి,




ఆంజనేయులు, బాషా, కరీం, మౌలాలి, బుజ్జి నిర్వహించారు. రాజాసింగ్ వంటి వారు మతాల మధ్య గొడవలు తేవాలని చేసే ప్రయత్నాలు విఫలం అవుతాయని వారు అన్నారు. ఎవరైన మతాలపై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. గతంలో నుపోర్‌శర్మపై కఠిన చర్యలు తీసుకుంటే ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండేవని అన్నారు. రాజాసింగ్ తిరిగి పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు మస్తాన్‌వలి, ఉదయగిరి వెంకటస్వామి తదితరులు కోరారు.

# శ్రీదత్తా వైద్యశాల ఆధ్వర్యంలో మూడు రోజుల మెగా ఉచిత వైద్యశిబిరం

**నరసరావుపేట, జూలై25 ప్రభాతవార్త :** పట్టణంలో శ్రీ దత్త సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మూడు రోజుల మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణాకాంత్ తెలిపారు. గురువారం స్దానికవైద్యశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. ఈ నెల 26 నుండి 28వరకు వైద్యశాల ఆరువసంతాలు పూర్తి చేసుకుని 7వ వసంతంలోకి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా వైద్యశిబిరం ప్రారంభమవుతుందన్నారు. శిబిరంలో రూ.1100ల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని,గుండె, బీపీ, షుగర్, ఆయాసం, మెదడు, నరాలు, కిడ్నీ, ఊపిరితిత్తులు, వెన్నుపూస, స్త్రీ, ప్రసూతి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు, చికిత్స అందిస్తామని, వినియోగించుకోవాలని ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ విజ్ఞప్తి చేసారు.



వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్

# అగ్ని గుండాలలో గడప-గడపకు మన ప్రభుత్వం

**ఈపూరు, ఆగస్టు25, ప్రభాతవార్త:** మండలంలోని అగ్నిగుండాల గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో నియోజవర్గంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

**వినుకొండ, ఆగస్టు25, ప్రభాతవార్త:** రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో పోలవరం




ముంపు ప్రాంతం ఎట్టపాక మండలంలోని గన్నవరం గ్రామంలోని వరద బాధితుల సహాయార్థం రూ. 65వేలు విలువ గల 300 దుప్పట్లను అందజేశారు. తెలంగాణ రాష్ట్రం, గుంటూరు-ప్రకాశం జిల్లాల రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ భూసిరెడ్డి శంకర్‌రెడ్డి చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సభ్యులు నాగరాజు, బి శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు, కార్యదర్శులు హనుమంతరావు, సంపత్, ఉపాధ్యక్షులు డాక్టర్ రమేష్‌బాబు, శేషు కుమార్, కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 28న ఉచిత వైద్య శిబిరం

**బొల్లాపల్లి, ఆగస్టు25, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, పోలీస్‌శాక సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని రావులాపురం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఈ నెల 28వ తేది ఏర్పాటు చేయనున న్నట్లు ఆ సొసైటీ జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరగనున్నట్లు చెప్పారు. కంటి సంబంధిత వ్యాదులు, విష జ్వరాలు, చర్మ వ్యాదులు, కీళ్ళ నొప్పులు, బీపీ, షుగర్, స్త్రీ సంబంధిత వ్యాదులకు పరీక్షలు చేసి వైద్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి రావులాపురం గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు.



# కుప్పం ఘటనపై తెదేపా నిరసన

**వినుకొండ, ఆగస్టు25, ప్రభాతవార్త:** కుప్పంలో అన్న క్యాంటీన్‌పై వైసీపీ దాడి, విధ్వంసాన్ని ఖండిస్తూ పట్టణంలో టీడీపీ నిరసన కార్యక్రమం చేపట్టింది. పట్టణ టీడీపీ అధ్యక్షులు పి.వి



సురేష్‌బాబు అధ్యక్షతన స్థానిక ఆర్టిసి బస్టాండ్ వద్ద గల బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సురేష్‌బాబుతోపాటు పలువురు టీడీపీ సీనియర్ నాయకులు పి. సైదారావు, దాసరి కోటేశ్వరరావు, ఆకుమల్ల ఖాసీం, షేక్ జానీ తదితరులు మాట్లాడుతూ కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా వైకాపా చేసిన కుట్ర, విధ్వంసం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు పట్టెడన్నం పెట్టే ప్రయత్నం చేస్తుంటే వైకాపా అడ్డుకోవడం రాక్షసత్వానికి నిదర్శనమన్నారు. సీఎం జగన్‌రెడ్డి తన వైఖరి మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పత్తి పూర్ణ, సుంకర శ్రీనివాసరావు, సోమేపల్లి బ్రహ్మయ్య, ఫరీదు, బాల గురవయ్య, ఈశ్వరయ్య, కృష్ణ, నాసరయ్య, రాంబాబు, నాగరాజు, రామారావు, దూళ్ల నాగార్జున, ఖలీల్, నాగేశ్వరరావు, అంజి, అజీజు, బాజీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**దుర్గి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** నర్స రావుపేట భువనచంద్ర టౌన్‌హాలులో శుక్రవారం జరిగే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని వైయస్ఆర్ క్రాంతిపథం మాచర్ల ఏరియా కోఆర్డినేటర్ బి.లక్ష్మీ కోరారు. డిఆర్‌డిఎ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాను మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాల్లోని నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**దుర్గి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** వినాయక విగ్రహ ప్రతిష్ట, పందిళ్లు, మండపాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరని దుర్గి యస్.ఐ పాల్ రవిందర్ అన్నారు. వినాయకచవితి పండగను పురస్కరించుకొని విగ్రహాల ప్రతిష్ట నిర్వహకులకు యస్.ఐ పలు సూచనలు చేశారు. విగ్రహాల ఏర్పాటు చేసుకోవటానికి తప ్పనిసరిగా కమిటి ఏర్పాటు కావాలన్నారు. కమిటివారి సంబంధిత వివరాలను పోలీస్‌స్టేషన్‌లో తెలపాలన్నారు. విగ్రహాల ఎత్తు, ఉత్స వాలు నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, ప్రదేశాన్ని, సమయాన్ని ముందస్తుగా తెలియచేయాలన్నారు. విగ్రహాలను రోడ్లకు అండగా ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దన్నారు. అగ్నిమాపక, విద్యుత్‌శాఖల అనుమతులు కూడా తీసుకోవాలని సూచించారు. విగ్రహాల మండపాల వద్ద అగ్నిమాపక ఉపకరణాలలో భాగంగా ఇసుక, నీటి నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. డీజె లాంటి లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేయవద్దన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించుకోవాలన్నారు. శాంతియుతంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విగ్రహాల ఊరేగింపును చేపట్టాలని సూచించారు. విగ్రహాల వద్ద ఎటువంటి అల్లర్లు జరిగినా ఆ విగ్రహ కమిటి సభ్యులదే బాధ్యతన్నారు. ఎమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ముందస్తుగా తమకు తెలియచేయాలన్నారు.

**ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి :** బొల్లాపల్లి మండలం రావులాపురం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని యస్.ఐ పాల్ రవిందర్ సూచించారు. వైద ్య శిబిరానికి వెళ్ళదలుచుకున్న రోగులకు ఆయా గ్రామాల నుంచి వాహన సౌకర్యం కల్పిస్తామన్నారు. వైద్యశిబిరానికి వెళ్లే రోగులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని, ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలని యస్.ఐ కోరారు.



యస్.ఐ పాల్ రవిందర్

# వినాయక చవితికి జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్ఐ

**రొంపిచర్ల, జూలై25 ప్రభాతవార్త :** మండలంలో వినాయక చవితికి తగిన జాగ్రత్తలు తీసుకుని నిబంధనలు పాటించాలని ఎస్ఐ సురేష్ గురువారం తెలిపారు. కమిటి సభ్యులు మైక్ పర్మిషన్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండాతగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. విగ్రహ నిమజ్జన సమయంలో డిజే, టపాసులు ఉపయోగించరాదని తెలిపారు. రాత్రి 10గంటల తర్వాత మైక్‌లు ఉపయోగించరాదన్నారు. రాత్రి సమయంలో విగ్రహాల వద్ద కమిటి సభ్యులు ఉండాలని, ట్రాఫిక్‌లో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఎస్ఐ సురేష్ సూచనలు చేసారు.

# ఘనంగా మదర్ థెరిస్సా 112 జయంతి

**విజయవాడ, ఆగస్టు 26, ప్రభాత'వార్త' :**
మదర్ థెరిస్సా 112 జయంతి వేడుకలు ఫిలంత్రోపిక్ సొసైటీ, డ్రీమ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా శుక్రవారం విజయవాడలోని ఐలాపురం హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసన మండలి సభ్యుడు మహ్మద్ రుహుల్లా మాట్లాడుతూ ప్రజల



మదర్ థెరిస్సా 112 జయంతి వేడుకలో పాల్గొన్న ఫిలంత్రోపిక్ సొసైటీ, డ్రీమ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

కష్టాలు తమ కష్టాలుగా భావించి సమాజానికి సేవలు అందించడంలోనే తృప్తి పొంది, వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన 24మంది సామాజిక వేత్తలకు మదర్ థెరిస్సా జాతీయ ప్రతిభా పురస్కారాలను అందించారు. అనంతరం ది అమెరికన్ యూనివర్శిటీ సౌత్ ఇండియన్ చాప్టర్ పీస్ అంబాసిడర్ డాక్టర్ అద్దంకి రాజా యోనా మాట్లాడుతూ పేదరికం, కుష్టు రోగులు, వృద్ధులు, అనాథలు, మహిళలకు సేవలు చేయడం చిన్న విషయం కాదన్నారు. డ్రీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సామాజిక ఉద్యమ నేత మేదర సురేష్ మాట్లాడుతూ ఈ పురస్కారాలు అందరికి సూర్తిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడడు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆకుమర్తి చిన ్న, నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ వినోద్‌కుమార్, ఈదా శామ్యూల్ రెడ్డి, షేక్ రసూల్, డాక్టర్ జల్లి విక్టర్, దొమ్మేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంలో విద్యార్థులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి

**మునునూరు, ఆగష్టు 26, ప్రభాత'వార్త'** :విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ చూపించాలని ముసునూరు మండలం పిహెచ్‌సి


బాలుర హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షల దృశ్యం

డాక్టర్ కిరణ్ కుమార్ విద్యార్థులను కోరారు. స్థానిక బిసి బాలుర వసతి గృహంలో హెచ్‌డబ్లువో షేక్ నజీర్ ఆధ్వర్యంలో 69మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులు చేతులు, కాళ్లు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రత్యేకంగా శ్రద్ద వహించాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతంగా తయారవుతారని డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎం'లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# దోమల నివారణకు మలాథిన్ ఫాగింగ్

**ఎ కొండూరు, ఆగష్టు 26, ప్రభాత'వార్త' :**
ఎ కొండూరు మండలం గొల్లమందల, గొల్లమందల తండా (ఎస్టీ) నూతన గ్రామ పంచాయితీ గ్రామాల్లో ఈ వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా మండల పిహెచ్‌సి వైద్య, ఆరోగ్యశాఖ,



ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు దోమల నివారణకు మలాథిన్ ఫాగింగ్ (పొగయంత్రం) నిర్వహించారు. ప్రస్తుతం సీజనల్ జ్వరాలు, అంటువ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా మురుగు కాల్వల్లో, డ్రైన్‌లలో ఈ ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు మండల పిహెచ్‌సి సూపర్‌వైజర్ ఎం.బాలమురళీకృష్ణ, సర్పంచ్‌లు దాడి సరిత, డి.రాముడు, తెదేపా సీనియర్ నేత దాడి రామారావు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట అన్నక్యాంటీన్‌లో నారా లోకేష్ బ్రాహ్మణి పెళ్ళిరోజు వేడుకలు

**జగ్గయ్యపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త :** పట్టణంలోని అన్నక్యాంటీన్‌లో శుక్రవారం నారా లోకేష్-బ్రాహ్మణి పెళ్ళిరోజు వేడుకను తెలుగుదేశం పార్టీనాయకులు నిర్వహించారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పర్యవేక్షణలో 49 రోజులుగా పేదలకు



అన్నక్యాంటీన్‌లో భోజనాలు పంపిణీచేయటం సంతోషం కలిగిస్తున్నట్లు పలువురు పార్టీ నాయకులు పేర్కొన్నారు. లోకేష్-బ్రాహ్మణీల పెళ్ళి రోజు పురస్కరించుకుని రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు పారుపల్లి రాకేష్ (డుండి రాకేష్), చిన్నా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నదానం కార్యక్రమానికి వితరణ అందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరాం ధనుంజయ, నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, మేకా వెంకటేశ్వర్లు, నూకల కుమారరాజ, పేరం సైదేశ్వరరావు, సామినేని మనోహర్, మైనేని రాధాకృష్ణ, కె రాఘవ, గెల్లా వైకుంఠరావు, కె సైదులు, చిట్టి,ఎం పవన్, అక్బర్, కె నాగేశ్వరావు, జి కొండ, సిహెచ్ నాగరాజు, బజారు రాంబాబు, చిన్నా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తుమ్మేపల్లి చినా ్న, స్వామి శ్రీను, వసంత హరి, భూపతి హరి, దోగుపర్తి సురేష్, మహంకాళి పవన్, జిల్లా సూరిబాబు, గన్నవరపు శ్రీను, జి మోహన్ వడ్డేపల్లి రవి, ఆర్ కృష్ణ, ఓ కిషన్‌రావు, మధుసూదనరావు, కె సుధాకర్, కె ప్రభాకర్, కె వాసు, మాధవ, పి శ్రీను, ప్రసాదు,ఎం మురళి, ఆర్ శేఖర్,యు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాలేటిలో ఈత శిక్షణ పొందుతున్న అగ్నిమాపక కేంద్ర సిబ్బంది

**జగ్గయ్యపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త :** ఈత ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని ఆకాంక్షిస్తూ ఉచితంగా ఈత శిక్షణలిస్తున్న డ్రీమర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, కోచ్‌లు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి దంపతులు స్థానిక అగ్నిమాపక కేంద్ర సిబ్బందికి ఈత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. జగ్గయ్యపేట మండలం కె అగ్రహారం శ్రీఓంకారేశ్వరేశ్వరస్వామివారి దేవస్థాన పాలేటి ఘాట్ వద్ద ఈత శిక్షణలను సురక్షిత పద్ధతిలో కొనసాగిస్తున్నారు. సాంకేతికంగా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఉపకరించే విధంగా నాలుగు రకాల శిక్షణలిస్తున్నట్లు కోచ్ పాండురంగారావు శుక్రవారం తెలిపారు. బాలలకు, మహిళలకు కూడా శిక్షణలు ఇస్తున్నామని, ఔత్సాహికులు ఎవరైనా శిక్షణ పొందవచ్చునని, వయసుతో పనిలేకుండా ఎవరైనా ఈత శిక్షణ పొందవచ్చునని పేర్కొన్నారు.

# రూ 25 లక్షలు బ్యాగ్‌ను దొంగిలించిన అగంతకులు

**చిలకలూరిపేట, ఆగస్టు26,ప్రభాతవార్త:**
మండలంలోని బొప్పూడి తాతపూడి జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న ఒక డాబా హోటల్‌లో గురువారం ఒక ప్రయాణికుడికి చెందిన బ్యాగు దొంగతనం జరిగింది. ఈ బ్యాగ్‌లో రూ 25 లక్షలు ఉన్నట్లు తెలిసింది. వివరాలు ఇలా ఉన్నాయి బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామానికి చెందిన పుసులూరి ఆంజనేయులు రూ 25లక్షలు నగదు బ్యాగులో పెట్టుకుని ఆటోలో చిలకలూరిపేట యన్ఆర్‌టి సెంటర్ వద్ద ఉన్న ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సులో రాత్రి 7.45 నిమిషములకు బెంగుళూరుకు బయలుదేరాడు. బస్ చిలకలూరిపేట మండలం బొప్పూడి తాతపూడి మద్య 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన ఓ డాబా హోటల్ వద్ద భోజనాల నిమిత్తం డ్రైవర్ ఆపాడు. ఆంజనేయులు నగదు ఉన్న బ్యాగును తన సీటు వద్ద ఉంచి కిందకు దిగాడు. తిరిగి 2నిమిషాల లోనే బస్సు ఎక్కాడు అంతలోనే బ్యాగులో ఉన్న రూ 25 లక్షల నగదు మాయమయినట్లు గుర్తించాడు. ఇదిలా ఉంటే ఆంజనేయులు బెంగుళూరులో విద్యార్థులు ఉండే అద్దె వసతి గృహాలు నిర్వహిస్తుంటాడు. ఆయన కుమారుడు నరేంద్రకూడా బెంగుళూరులోనే సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటుచేసుకొని ఉంటున్నాడు. ఇటీవల ఆంజనేయులు తన స్వ గ్రామం అయిన వింజనంపాడు వచ్చాడు. ఆయన కుమారుడు నరేంద్ర తన పేరుతో బెంగుళూరులో ఉన్న ఒక స్థలాన్ని లండన్‌లో ఉన్న ఒక మిత్రుడికి విక్రయించాడు. దానికి సంబందించిన నగదును మిత్రుడు నరేంద్రకు పంపాడు. దానిని చిలకలూరిపేటకు చెందిన వారు నగదు రూపంలో రూ25లక్షలు వింజనంపాడు గ్రామానికి వెళ్లి అతని తండ్రి ఆంజనేయులకు అందచేశారు. వాటిని తీసుకొని బెంగుళూరుకు బయలుదేరిన ఆంజనేయులు బ్యాగ్‌లోనుంచి బస్ ఆగిన సమయంలో గుర్తుతెలియని దుండగులు చోరి చేశారు. ఆంజనేయులు ఎక్కిన బస్సును చిలకలూరిపేటనుంచి ఒక కారు ఫాలో అవుతున్నట్లు, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో సిసి కెమేరా పనిచేయకుండా గమ్ అతికించి ఉన్నట్లు గుర్తించారు. దీనితోపాటు అంజనేయులు బస్సు దిగిన సమయంలో ఇద్దరు వ్యక్తులు బస్‌లోనికి ఎక్కి ఆయన బ్యాగ్‌లో నగదు సంచిని తీసుకువెళ్లినట్టు ఒక మహిళా ప్రయాణికురాలు చెప్పింది. చిలకలూరిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మిట్టపల్లిలో మాదక ద్రవ్యాలు..దుష్పలితాలు పై అవగాహన సదస్సు

**యడ్లపాడు, అగస్టు 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ పర్యవేక్షణలో


సదస్సులో పాల్గొన్న విద్యార్ధిని, విద్యార్దులు అధ్యాపకులు, వైద్య బృంధం

కళాశాల జాతీయ సేవ సమితి విభాగం మరియు కాటూరి మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్స్ సంయుక్తంగా మాదక ద్రవ్యాలు వాటి దుష్ఫలితాలు అనే అంశం పై శుక్రవారం ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం విద్యార్దినీ విద్యార్దులకు డాక్టర్ రాజశేఖర్, శ్వాసకోస నిఫుణులు వారి బృంధంతో కలసి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విపులంగా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో భాగంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్దులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని, తద్వారా వ్యక్తిగత కుటుంబ, సమాజ పురోగతి ఉంటుందని విద్యార్దులకు సూచించారు. కళాశాల సెక్రటరి ఎమ్‌బివిఎస్ సత్యనారాయణ మరియు కళాశాల వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి కిశోర్ సదస్సుకు విచ్చేసి వైద్య బృందాన్ని మరియు కళాశాల ఎస్ఎస్ఎస్ విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటూరి హస్పిటల్ వైద్యులు జాహీద్, శ్యామ్, కళాశాల ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్ఎస్ఎస్ విభాగ అధిపతి జయరావు మిరియాల, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

# చవితి వేడుకలకు సిద్ధమవుతున్న గణనాధులు

**యడ్లపాడు, అగస్టు 26, ప్రభాతవార్త :** చవితి వేడుకలకు గణనాధుల విగ్రహాలు మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో సిద్దమవుతున్నాయి. గణేష్ విగ్రహాల ధరలు చుక్కలను తాకుతున్నాయని అంటున్నారు. గణేష్ ఉత్సవాల కోసం మండలంలో వినాయక విగ్రహాలు తయారి ఉంది ఒక్క ప్రాంతములోనే. ఇంకా బారీ విగ్రహాలు కావాలన్నా పట్టణాలకు వెళ్లవలసి వస్తుంది. గత సంవత్సరం కంటే రేట్ల విషయంలో మాత్రం డబుల్ రేట్లు పలుకుతున్నాయని అంటున్నారు. విగ్రహాల తయారీకి వాడే ముడిసరుకు ధరలు భారీగా పెరగడంతోనే ధరలు పెంచాల్సి వచ్చిందంటున్నారు విగ్రహాల తయారీదారులు.

# యార్డుకు 28వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, ఆగష్టు26,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 28,616 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 30,120 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 3,353 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.7,000నుంచి 26,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.8300నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.19,000 నుంచి రూ.28,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 27,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.23,500వరకు, బాడిగి రూ.10,700 నుంచి 26,300వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

# కలం నా ఆయుధం గ్రంధావిష్కరణ

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 26, ప్రభాతవార్త :**
ప్రముఖ పాత్రికేయులు,సుప్రసిద్ధ సంపాదకులు,పార్లమెంటేరియన్ దివంగత కోటంరాజు రామారావు రచించిన "ది పెన్ యాజ్ మై స్వోర్డ్" ఆంగ్ల మూలానికి రచయిత,అనువాదకులు కందిమళ్ళ శివప్రసాద్ తెలుగు అనువాదం "కలం నా ఆయుధం"( ఓ పాత్రికేయుడి జ్ఞాపకాలు) గ్రంధావిష్కరణ సభ ఈనెల 28వ తేది ఆదివారం సాయంత్రం 4నుంచి 6గంటల వరకు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య గ్రంధాలయ ఆవరణలో జరుగుతుందని కార్యక్రమం నిర్వాహకులు కందిమళ్ళ శ్రీరామ్ తెలిపారు.జయచాముండేశ్వరీ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో వెలువడుతున్న ఈ గ్రంధావిష్కరణ సభలో ప్రముఖ సాహితీవేత్త,సంగీత విద్వాంసులు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తారని,ముఖ్యఅతిధిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కేజి శంకర్ గ్రంధాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు.గౌరవాతిధులుగా ప్రముఖ కథా రచయిత కాట్రగడ్డ దయానంద్,రచయిత్రి డాక్టర్ సి.భవానిదేవి,సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ పుస్తకంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారని శ్రీరామ్ తెలియజేశారు.

# విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు వృద్ధిచేస్తూ పట్టాభిషేకం

**జగ్గయ్యపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
విద్యార్థి దశ నుండే బాలల్లో నాయకత్వ లక్షణాలను వృద్ధిచేసే లక్ష్యంతో శ్రీ వివాన్ గ్లోబల్ స్కూలు యాజమాన్యం పలు విభాగాల్లో బాలలకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ పట్టాభిషేక (ఇన్విస్టిట్యూర్) కార్యక్రమం నిర్వంచటం అభినందనీయమని పట్టణ ఎస్ఐ బివి



శ్రీ వివాన్ గ్లోబల్ స్కూలులో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను వృద్ధిచేస్తూ నాయకత్వ పట్టాభిషేక కార్యక్రమం నిర్వర్తిస్తున్న పట్టణ ఎస్ఐ బివి రామారావు, ప్రిన్సిపాల్ కీర్తి

రామారావు అన్నారు. పట్టణంలోని అయ్యప్పనగర్ ప్రాంతంలోగల శ్రీ వివాన్ గ్లోబల్ స్కూలులో శుక్రవారం ప్రిన్సిపాల్ కీర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎస్ఐ రామారావు ముఖ్యఅతిధిగా పాల్గొని బాలలకు బ్యాడ్జీలు అందజేసి వారితో ప్రమాణ పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవటం ద్వారా బాధ్యతలను ఏవిధంగా నిర్వర్తించాలి, సమస్యలను ఎలా అధిగమించాలి అనేది అనుభవంలోకి వస్తుందన్నారు. క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడుతుందంటూ స్కూలు యాజమాన్యాన్ని అభినందించారు. అతిధిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎవరికైనా వారికున్న శ్రద్ధే వారి గెలుపోటములకు దారి తీస్తుందన్నారు. చదువులతోపాటు సంస్కారం కూడా అలవర్చుకోవటం విద్యార్థుల భవితకు వన్నెతెస్తుందన్నారు. బాలలకు భవిష్యత్ జీవనంలో కూడా ఉపకరించే విధంగా ఈకార్యక్రమాన్ని విద్యాసంస్థ చేపట్టటాన్ని ప్రశంశించారు. స్కూలు యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్ కీర్తిని అభినందిస్తూ ఈవిధానాన్ని కొనసాగించి ఇతర విద్యాసంస్థలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులను నిర్లక్ష్యం చేస్తున్నారు

**చాట్రాయి,ఆగస్టు26,ప్రభాతవార్త** ప్రజాప్రతినిధులను నిర్లక్ష్యం చేయటం వల్లే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిల్లలు ఎవ్వరూ చేరలేదని మండల పరిషత్ సర్వసభ్యసమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు.శుక్రవారం ఎం.డి.ఓ కార్యాలయంలో ఎం.పి.పి. లంకా నిర్మల అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం జరిగింది.విద్యాశాఖపై సమీక్ష జరుగుతుండగా మండల విద్యాశాఖాదికారి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ చాట్రాయిలో జూనియర్ మహిళా కళాశాల మంజూరు అయిందని విద్యార్ధునులు జాయిన్ కాకపోవటం వల్ల ప్రారంభం కాలేదని ప్రజాప్రతినిదులు జోక్యం చేసుకొని విద్యార్దులను జాయిన్ చేసేందుకు సహకరించాలని చెప్పారు. దీనితో ఎం.పి.టి.సి.లు, సర్పంచ్‌లు



ఒక్కసారిగా ధ్వజమెత్తి ఎవ్వరికి చెప్పారని మాకే మంజూరు విషయం తెలియకపోతే ప్రజలకు ఎలా తెలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్.పి.టి.సి.సభ్యురాలు చెలికాని అనూష నాకే ఈ విషయం చెప్పలేదని ఎం.ఇ.ఓ.పై విరుచుకుపడ్డారు.ప్రజా ప్రతినిధులపై అధికారులు,ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యహరించటం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఎం.డి.ఓ. మురళీకృష్ణ జోక్యం చేసుకొని ఈ విషయంలో కొంత నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవమేనని దీనిపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని హమీఇవ్వటంతో సభ్యులు శాంతించారు. పాఠశాలలో ఉపాద్యాయులు కొరత ఉందని దీనిపై ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని ఉన్న ఉపాద్యాయులు కూడా సక్రమంగా పనిచేయకుండా ప్రభుత్వాన్ని విమర్శించటమే లక్ష్యంగా ఉన్నారని ఎం.పి.టి.సి. చింతకుంట్ల వేంకటేశ్వరరావు,పోతురెడ్డిపల్లి కృష్ణ, సర్పంచ్ మిద్దె శివాజీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో ఎ.ఇ. సంజయ్ మాట్లాడుతూ జగనన్న కాలనీలలో రెండో ఫేజ్‌లో భాగంగా కరెంట్ లైన్లు ఏర్పాటు చేసేందుకు అనుమతి వచ్చిందని అంతేకాకుండా ఆయా కాలనీలలో ఇళ్లు కట్టుకునేవారికి కరెంట్ సర్వీసులకు కూడా దరఖాస్తు చేయకుండానే మీటర్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి లీనా బెంజిమేన్, డి.ఇ.ఇ. లక్ష్మణరావు అన్ని గ్రామాల ఎం.పి.టి.సి.లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# జనరల్ క్విజ్ పోటీల విజేతలకు అభినందనలు

**గుంటూరు విద్య, ఆగష్టు 26, ప్రభాతవార్త :**
స్థానిక ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాలలో విదా ్యర్థులకు క్లబ్ ఎండ్యూవర్ ఆధ్వర్యంలో జనరల్ క్విజ్ పోటీలు నిర ్వహించారు.పలువురు విద్యార్థిని విద్యారు ్థలు క్విజ్ పోటీల్లో ఆసక్తిగా పాలొ ్గని బహుమతులు గెలుచుకున్నారు.గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రవీంద్ర,వివిధ విభాగాల అధిపతులు బహుమతులు,ప్రశంసాపత్రాలను అందజేశారు.పోటీలను కళాశాల సాంస్కృతిక విభాగాధిపతి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# ఎన్డీటివి గొంతునులమటానికి జరుగుతున్న ప్రయత్నాల్ని నిరసిద్దాం

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 26, ప్రభాతవార్త :**
ప్రముఖ మీడియా సంస్థ ఎన్‌డిటివి గొంతు నులమటానికి కార్పొరేట్ పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయని తన శక్తిమేరకు వాస్తవాలను ప్రజలకు అందించి స్వతంత్ర జర్నలిజంతో గుర్తింపు పొందిన ఎన్‌డిటివి బలవంతపు టేకోవర్‌కి వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ గళం విప్పాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.కార్పొరేట్ వాళ్ళ ప్రయోజనాలే వార్తలుగా మారితే ప్రజాస్వామ్యం పెనుప్రమాదంలో పడుతుందని ముంచుకొస్తున్న ఈ ప్రమాదం నుండి దేశాన్ని కాపాడుకోవడానికి దేశభక్తులందరూ ఏకమవ్వాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# జగ్గయ్యపేటలో మదర్ థెరిస్సా జయంతి

**జగ్గయ్యపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ/శ్రీమతి లిల్లీ ఫిలిప్ మెమోరియల్ ఆధ్వర్యంలో వారి కుమారుడు జయపాల్ భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆల్ సెంటెన్స్ (అమెరికన్) ఆసుపత్రిలో రోగులు, గర్భిణీలకు, పట్టణంలో నిరుపేదలు, వృద్ధులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జయపాల్ స్నేహితుడు శ్రీరామ్ సింగ్ మాట్లాడుతూ మానవతావాది నోబుల్ బహుమతి గ్రహీత మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో సిస్టర్ మేరీ ఆన్టో, సిస్టర్ క్లారిట్, న్యాయవాది రామారావు, జూపూడి దాసు, లంకపల్లి రవిప్రసాదు, వల్లాల గాంధీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

**వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో...** పట్టణంలోని ఆల్ సెంటెన్స్ ఆసుపత్రి వద్ద వైఎస్ఆర్‌సిపి నాయకులు శుక్రవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, నాయకులు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, ఆకుల బాజీ, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, కాశీ కిషోర్, శ్యామ్యూల్, చారుగుండ్ల కొండ, ఉద్దగిరి అయ్యప్ప, ముత్యాల నవీన్ తదితరులు పాలొ ్గని ఘనంగా నివాళులర్పించారు.

**జెడ్‌పి బాలుర హైస్కూలులో...**



మదర్ థెరిస్సా జయంతి వేడుకలో శ్రీ/శ్రీమతి లిల్లీ ఫిలిప్ మెమోరియల్, భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు.

పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలులో శుక్రవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఏ మాధవీలత, ఉపాధ్యాయులు బాదే నాగేశ్వరరావు, కె శంకరరావు, ఎం కృష్ణయ్య, భాగ్యలక్ష్మి, పిడి నాగేశ్వరరావు, సావుడా సునీత తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనార్టీలకు తీరని అన్యాయం

**ఎ కొండూరు, ఆగష్టు 26, ప్రభాత'వార్త' :**
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మైనార్టీ ఓట్లతో గెలిచి అధికారం చేపట్టాక మైనారీటలకు తీరని అన్యాయం చేసిందని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ శాఖ అధ్యక్షుడు ఎస్‌కె ఆదాం షరీఫ్ శుక్రవారం చీమలపాడు ప్రెస్‌మీట్‌లో ఆరోపించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు బడ్జెట్‌లో మైనార్టీలకు పెద్దపీట వేసి విద్య, ఉద్యోగ, సామాజిక ఆర్థిక రంగాల్లో అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేద ముస్లీం యువతుల వివాహ సమయంలో చంద్రబాబు రూ.50వేలు దుల్హన్ పథకం కింద మంజూరు చేయగా, ఆ పథకాన్ని జగన్ పాదయాత్రలో రూ.1లక్ష అందచేస్తానని తప్పుడు వాగ్దానాలు చేసి తీరా అధికారం చేపట్టాక దుల్హన్ పథకం పూర్తిగా రద్దు చేయడం సిఎం మడమ తిప్పను, మాట మార్చను అని చెప్పి మైనార్టీల ఓట్లు దండుకొని గెలిచి అధికారం చేపట్టిన తర్వాత దుల్హన్ పథకం రద్దు అని సిఎం మాట మార్చి, మడమ తిప్పడం కాదా అని ఆదాం షరీఫ్ ప్రశ్నించారు. రంజాన్ తోఫా, విదేశీ విద్య, హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం (సబ్సిడీ) హజ్ హౌస్‌లు నిర్మించిన ఘనత చంద్రబాబుదేనని, ప్రస్తుతం వెలగపూడిలో చంద్రబాబు ఏర్పాటు చేసిన తాత్కాలిక రాజధాని అమరావతి తప్ప ఈ మూడేళ్లలో వైసిపి ప్రభుత్వం రాజధాని నిర్మాణం చేపట్టకుండా, మూడు రాజధానుల పేరుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలకు మూడు ముక్కలాట సిఎం చూపించడం అంతా భ్రాంతేనని ఆదాంషరీఫ్ సిఎం వైఖరిని విమర్శించారు. ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలోనే మైనార్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో మైనార్టీలపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని, ముస్లీం మైనార్టీలు అభద్రతాభావంతో జీవిస్తున్నారని, ఇకనైనా ఈ ప్రభుత్వంలో ముస్లీం మైనార్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా, కృషి చేయడంతో పాటు, రద్దు చేసిన దుల్హన్ పథకం, విదేశీ విద్య, రంజాన్ తోఫా పథకాలను పునరుద్ధరించి ఆదుకోవాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, ఆదాం షరీఫ్ ఈ ప్రెస్‌మీట్‌లో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

